11-02-2020

అమరావతి

## ఆంధ్రప్రదేశ్ రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో ఇకపై ఆటో మ్యుటేషన్ సేవలు అమలు

- సచివాలయంలో ఆటో మ్యుటేషన్ సేవల పోస్టర్‌ను విడుదలచేసిన ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్మోహన్ రెడ్డి
- హాజరైన రెవెన్యూశాఖ మంత్రి సుభాష్ చంద్రబోస్
- భూయాజమాన్య హక్కుల మార్పిడి (మ్యుటేషన్) ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో ముందడుగు
- ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రైతులకు చెందిన క్రయ, విక్రయ భూమి వివరములు రిజిస్ట్రేషను చేయబడినప్పటి రెవెన్యూ రికార్డులలో మార్పులు కొరకు తహసీల్దారు కార్యాలయం మరియు మీ సేవా కేంద్రాల చుట్టూ తిరగవలసి వచ్చేది
- అందువలన రైతులకు అసౌకర్యం కలుగుటయే కాకుండా రెవెన్యూ కార్యాలయాల్లో అవినీతికి ఆస్కారం ఏర్పడింది
- ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషను చేయబడిన భూముల వివరాలు రెవెన్యూ రికార్డులలో సత్వరం మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆటో మ్యుటేషన్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.
- ఆంధ్రప్రదేశ్ భూమి హక్కులు మరియు పట్టాదార్ పాస్‌బుక్ చట్టం, 1971 ను సవరించడం ద్వారా భూ బదలాయింపు వివరాలు రికార్డు చేయడానికి గాను, రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన అధికారులను తాత్కాలిక(ప్రొవిజనల్) రికార్డింగ్ అధికారులుగా గుర్తింపు

- వీరి నియామక అధికారం సంబంధిత జిల్లా కలెక్టర్లదే.
- రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే రెవెన్యూ రికార్డుల ఆన్‌లైన్ భూమి బదలాయింపు కొరకు ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేకుండా భూ రికార్డుల మార్పిడి నమూనా (ఆర్ ఓ ఆర్ –1బి, అడంగల్) వివరములు ఆన్ లైన్ ద్వారా రెవెన్యూశాఖకు పంపబడతాయి.
- ఈ భూ మార్పిడి వివరాలను మీభూమి పబ్లిక్ పోర్టల్ ( (www.meebhoomi.ap.gov.in) లో సరిచూసుకునే సదుపాయం కూడా కల్పించబడింది
- ఆటో మ్యుటేషన్ పైలట్ ప్రాజెక్టు కృష్ణా జిల్లా కంకిపాడు మండలం నందు 2019లో ప్రారంభం
- విజయవంతంగా అమలవుతున్న ఆటో మ్యుటేషన్
- ఆటో మ్యుటేషన్ విధానాన్ని రాష్ట్రమంతటా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం

## ఆటో మ్యుటేషన్ వల్ల ఉపయోగాలు

- భూ రిజిస్ట్రేషన్ మొదలు, e - పాసుబుక్ జారీ వరకు ఆన్‌లైన్‌లో జరగనున్న మొత్తం ప్రక్రియ
- ఇకపై పట్టాదారులు ఆన్ లైన్ భూ బదలాయింపు కోసం మీ సేవా కేంద్రాలు, తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేకంగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు
- భూ బదలాయింపు ప్రక్రియ ప్రతి దశలో పట్టాదారు మొబైల్ నంబరుకు సంక్షిప్త సమాచారం ద్వారా అందనున్న అప్‌డేట్
- 30 రోజుల్లో తహసీల్దార్ ధృవీకరణ, తర్వాత రెవెన్యూ రికార్డుల నందు R O R - 1 B లో శాశ్వత నమోదు -అనంతరం e - పాసుబుక్ వెంటనే పొందే అవకాశం